# పునరావృత్తం

**జి. నరసింహశర్మ**

'ఛీ, వెధవలోకం! వెధవ బ్రతుకు! జీవించేకంటే చస్తే మేలు! నేనెవరికోసరం ఏడవాలి? ఎవరు నాకోసం ఏడవాలి? అయినా లోకంలో నా అన్నవాళ్ళెవరేనా వుంటే "అయ్యో! చస్తే ఎలాగ?" అని బాధపడాలి. అంతేకాని ఈ జానెడు పొట్టకోసమని ఇంకా పాడుపన్లు ఎందుకు చెయ్యటం? కాని నిజాయితీగా పోదామంటే జీవితం సాగదు. ఇంక ఏమయినాసరే పాడుపనులు మాత్రం చెయ్యకూడదు.

"ఇంతకీ తను లచ్చికోసం తప్ప యింకెవరికోసరమూ కాగు జీవించేది" అనుకుని రోడ్డుమీద గబగబ అడుగులేసుకుని వచ్చేస్తున్నాడు అప్పుడే జైల్లోంచి విడుదలయిన గురయ్య.

గూడెం చేరుకునేసరికి అరుగుమీద కూర్చుని చుట్టలు చుడుతున్న చెంచయ్య "ఏరా? గురాయ్! ఎప్పుడు యిడుదలయినావ్" అని పరామర్శించేడు.

'ఇయాళే యిడిసిపెట్టినారు!' అంటూ 'ఏదీ? ఓ పొయిలా పారీ మావా!' అన్నాడు. అలా అంటూనే చెయ్యిజాపి చెంచయ్య యిచ్చిన పొగాకు తీసుకుని చుట్టచుట్టి, తువ్వాలు దులిపి పైమీద వేసుకుని 'వెళ్ళొస్తాను మావా!' అన్నాడు గురయ్య.

'ఎళ్ళెల్లు, యింకేనా బుద్ధిగా మసులుకో!' అన్నాడు చెంచయ్య.

'దానికేముందిలే! అలాగే!' అని చుట్ట ముట్టించి ఘట్టిగా రెండు పీల్పులు పీల్చి పొగ వదుల్తూ ఇంటివేపు బయలుదేరేడు గురయ్య.

ఇంటికొచ్చేసరికి తలుపు దగ్గరగా వేసుంది. తలుపు తోసుకుని ఇంట్లోకి వెళ్ళి కడవలో మంచినీళ్ళు తాగి నులకమంచంమీద నడ్డి చేరవేశాడు.

ముక్కులోంచి, నోట్లోంచి పొగవదుల్తూ తన పాతజీవితంవేపు ఒక్కసారి మనస్సు పోనిచ్చాడు.

## 2

గురయ్య అప్పుడు పంతులుమిల్లులో డ్రైవరుగా పనిచేసేవాడు. నెలకి ఇరవై రూపాయిలు జీతం. ఉదయం 8 నుండి 11 వరకు, మధ్యాహ్నం 2 నుండి 5 వరకు మిల్లులో వుండేవాడు. తర్వాత ఇంటికి చేరేవాడు. అప్పుడప్పుడు తాగడం మామూలయినా ఎవ్వరిజోలికి పోయేవాడుకాడు. తప్పతాగినా తిన్నగా యింటికొచ్చి చిత్తుగా నిద్రపోయేవాడు. అందుచేతనే గూడెంలో అందరికి అభిమానం.

అతనిభార్య లచ్చికూడా ఏదో కూలినాలి చేసి సంపాదిస్తూ వుండేది. వారికొడుకు చంద్రం. నాలుగు ఏళ్ళవాడు. వీరు ముగ్గురు హాయిగా ఏకూ చింత లేకుండా కాలం గడిపేవారు.

ఒకసారి చంద్రానికి జబ్బుచేసింది. ఏదో జ్వరంఅని వైద్యుడిచేత మందు యిప్పించేరు. వారంరోజులయినా జ్వరం తగ్గకపోతే వైద్యుడు వచ్చి చూసి టైఫాయిడని నిర్ణయించేడు. డబ్బిస్తేకాని మందివ్వనన్నాడు.


"ఎంతవుతుం"దన్నాడు గురయ్య.

"అధమం వారానికి పదిరూపాయిలవుతుంది. నాలుగు వారాలేనా మందివ్వా"లన్నాడు.

వారానికి పదిరూపాయలంటే మాటేమిటి? తను పంతులుమిల్లు చక్రంతో నెల్లాళ్ళు హోరాహోరీ పోట్లాడితే పంతులు ఇరవై యిస్తాడు. తన పదిహేనురోజులకష్టం చంద్రం వారంరోజులమందుకి వైద్యుడికి యివ్వాలి. తనదగ్గర చూస్తే ఆరణాలు వున్నాయి. చంద్రానికి చూస్తే ప్రాణంమీదికి వచ్చింది. గురయ్యకేం తోచలేదు. పంతులు దగ్గరకెళ్ళేడు. పదిరూపాయ లప్పుయిమ్మన్నాడు. నెలకయిదు రూపాయలు తీసుకుని అప్పులో చెల్లుపెట్టుకోమన్నాడు.

"బాగుంది! వెధవది మిల్లుచూస్తే నష్టంతో నడుస్తున్నది. నీకు జీతంలో అప్పుకావాలీ? వెధవది, నీ జీతం ఖర్చుకాకుండానే ఖర్చవుతున్నది. ... నీ జన్మలో ఎప్పుడేనా నీ జీతం అంతా పట్టుకునెళ్ళేవురా?" అని మీసం దువ్వుతూ పాతపాటేపాడేడు పంతులు.

బతిమాలి, బతిమాలి విసుగెత్తి ఆ రోజు సెలవుపెట్టి గూడెం చేరుకున్నాడు. ఇంటికొచ్చేసరికి "లచ్చి" ఏడుస్తున్నది. చంద్రం మంచందగ్గిర చాలామందివున్నారు. చంద్రం



# పునరావృత్తం

జీవితం యిటో, అటోగావుంది. ఆఖరికిటుణా లలో వున్నాడు.

గురయ్యా తెగించేశాడు. పంతులింటికి పరిగెట్టేడు. ఆవూర్లో పంతులుతప్ప యింకెవరు అప్పుయివ్వరన్న సంగతి తనకు తెల్సును.

పంతులు పొలమెళ్ళేడు. ఇటూ, అటూ చూసి యింట్లోకిదూరేడు. పంతులుకి పిల్లా పాప ఎవరూ లేరు. మేనల్లుడు ఒకడున్నాడు. వాడు మిల్లుకి వెళ్ళేడు. పంతులు భార్య వంటింట్లో వంటచేసుకుంటూంది. యిదే సమయమనిగదిలో దూరి తను తెచ్చిన వూచతో పందుసుపెట్టి తెరచి పైనే వున్న నోట్లకట్ట మొల్లో పెట్టి వంటింటివేపు చూశాడు. ఆవిడ పూజ చేసుకుంటున్నది. మెల్లిగా పెరట్లోంచి వుడాయించి వైద్యుడికి డబ్బిచ్చి యింటికి తీసుకొచ్చేసరికి కాలం మించిపోయింది.

గురయ్యా దేనికోసం తెగించేడో ఆ ఫలితం దక్కలేదు. ఇంక చంద్రాన్ని అక్కడుంచి లాభంలేదని నలుగురు కలసి చేయవలసిన పని పూర్తిచేసుకుని తిరిగివచ్చేరు. వచ్చేసరికి పంతులు పోలీసులతో సహా తయారయేడు. గురయ్యాని లారీలో ఎక్కించి తీసుకెళ్ళిపోయేరు.

లచ్చి బావురుమంది.

ఏణ్ణర్థం కటకటాల్లో కాలక్షేపం చేశాడు గురయ్యా.

జరిగినదంతా కలలా గురయ్యా కళ్ళముందు కదిలిపోయింది.

"ఏంమావాఁ? ఎప్పుడొచ్చేవు?" అన్న మాటలతో అతనికి బాహ్యప్రపంచం మీదకి దృష్టి కలిగింది.

"ఏమే లచ్చీ? బాగున్నావా? యివాళే వచ్చేను," అన్నాడు గురయ్యా వడుక్కున్న వాడు లేస్తూ!


"పోనీలే!" అంటూ తెచ్చిన చితుకులు అక్కడ పడేసి మంచం దగ్గరగా వచ్చి కూర్చుంది.

అసలు లచ్చికూడా అతని స్వంత భార్య కాదు. ఆరేళ్ళ క్రితం తనతో వచ్చేసింది. అప్పటినుంచీ తనతోనే వుండిపోయింది.

"యింకేనా బుద్ధిగా వుంటావా? లేక మళ్ళీ కటకటాల్లోకెళ్తావా మావాఁ?" అని అడిగింది లచ్చి అతన్ని.

"అలాగే లేయే! ఆకలేస్తుంది ఏమేనా పడే," అన్నాడు నవ్వుతూ!

లచ్చి పెట్టిన అన్నం తిని తిరిగి నడుం వాల్చేడు.


మిచ్చెల్స్

**కిసాన్** పానీయాలు *

ఆరంజి స్క్వాష్ - లిమన్ స్క్వాష్ - లిమన్ బార్లీ. ఆరంజి బార్లీ - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్ స్క్వాష్ - లైంజూస్ కార్డియల్ మొదలైనవి.




మధురమైన ఈ పండ్ల పానీయం వారికెంత బాగుంటుందో మీరే తెలుసుకోవచ్చును. మంచి పండ్ల రసాలతో తేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగూన సేవించవచ్చును. ఇవి మీ కుటుంబానికికూడ తగినవి. ప్రతి ఆదివారం తప్పకుండ తీసుకోండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో ఉంచుకోవండి.

*ఫలములు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.

కిసాన్ ప్రాడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్, బెంగుళూరు

## 3

సాయంకాలం అలా మిల్లువేపెళ్ళాడు. గురయ్యని చూసేసరికి పంతులుప్రాణాలు పైకి పోయేయి.

పంతులుని చూసేసరికి చేతులెత్తి "దండాలు పంతులుగోరూ! బాగున్నారా?" అన్నాడు.

లేనిధైర్యం తెచ్చుకుని "ఎప్పుడొచ్చేవురా? మీ లచ్చి వాళ్ళు బాగున్నారా?" అన్నాడు.

"యియ్యాళే వచ్చేను. అమ్మగోరు, అబ్బాయిగోరు శేమంగున్నారు కదా?" అన్నాడు దగ్గిరగా వస్తూ.

"యిప్పుడేంచేస్తావురా?" ఈ మాటలు ధైర్యంగానే అన్నాడు పంతులు.

"ఏం సేస్తాను? యింకెక్కడే నా కొలువు చూసుకోవాలి" అన్నాడు గురయ్య వినయంగా.

పంతులుకి ఎంచేతనో వాడికి పని యివ్వాలనిపించింది. "ఏరా! గురాయి! నా దగ్గిర పొలంపని చూడకూడదూ, పాతజీతంమీద?" అన్నాడు.

గురయ్య ఆశ్చర్యపోయేడు. పంతులు జన్మలో తనతో మాట్లాడుతాడనుకున్నాడుతను. కాని పనిచేస్తానంటే ఆశ్చర్యపడ్డాడు. మర్నాడే పనిలో చేరాడు.

## 4

గురయ్య పనిలో చేరి ఆరుమాసాలు గడిచిపోయేయి. ఎంతో నమ్మకంతో పనిచేసుకుపోతున్నాడు. పంతులుకూడా ఎంతో అదరించుకున్నాడు గురయ్యని.

ఆవేళ గురయ్య తప్పతాగేసి యింటికి వస్తున్నాడు. తనముందర తను మునుపు చేస్తున్న డ్రైవరుపని చేస్తున్న సత్యం, యింకెవడో కలసివెళ్తున్నారు.

సత్యం పంతుల్ని వెడతిడుతున్నాడు. ఆ మాటలువిన్న గురయ్య కోపంతో చేతిలో వున్న కర్రతో "అళ్ళవుప్పుతింటూ అళ్ళనే తిడతావురా?" అంటూ సత్యం బుర్రమీద బలంగా కొట్టేడు. సత్యంబుర్ర బద్దలయింది.

రక్తం ధారగా కారిపోతున్నది.

అదేం పట్టించుకోకుండా యింటికివెళ్ళి పడుక్కున్నాడు. ఆసంగతి తెలిసిన పంతులు ఆశ్చర్యపడిపోయేడు. మరికొంతసేపటిలో మిల్లు ముందరనుంచి గురయ్యను ఎక్కించుకొని పోలీసులారీ వెళిపోయింది.

"ఈ మాటు మూడేళ్ళు శిక్షట! గురయ్యకి" అన్నాడు పంతులు లచ్చితో.

"ఛీ! వెధవబతుకు. ఈ మాటు విడుదలయిన దగ్గిరనుంచేనా నిజాయితీగా బతకాలి బతుకుతానుకూడాను" అనుకున్నాడు గురయ్య జైలుగదిలో తనకిచ్చిన అరుకు దుప్పటి కుంటూ!. ★

కాల్గేట్‌కు నిదర్శనమున్నది!
కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
ఒకే ఒకసారి తోముకుంటే
దంతక్షయానికి కారణమైన క్రిములను నూటికి 85 వంతులు అది తొలగిస్తుంది



— ఋజింపబడినటనే కాల్గేట్‌తో దంతములను తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా చాల మందికి అరికట్టును. దంతశాస్త్ర చరిత్రలో మరి ఏవి ఇట్టి గుణము యిచ్చినట్లు ప్రచురింప బడలేదు.

దుర్గంధాన్ని ఆపుతుంది తక్షణమే



— 10 మంది మీద జరిపిన శాస్త్ర పరిశోధనలవలన అందులో 7 గురికి నోటి దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే పోగొట్టినట్లు రుజువైంది.


ప్రజలందరికి హితమైనది



— దేశమందంతటా విరివిగా వాడబడుచున్న ముఖ్యమైన టూత్ పేస్టులలో కాల్గేట్ మార్కుగలవే ఎక్కువ హితవుగానుండి ప్రజాదరణ పొందుచున్నట్లు తెలుస్తున్నవి.

కాల్గేట్ ఒక్కటే ఈ మూడింటిని చేస్తుంది! దంతములను పరిశుభ్రము చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంత క్షయాన్ని నిరోధిస్తుంది!

ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్న టూత్ పేస్టు!




ఎకానమీ సైజు కొనండి... ఆదా చేసుకోండి.

సత్ఫలితాలకు కాల్గేట్ టూత్ బ్రష్‌నే ఎల్లప్పుడూ వాడండి